


ఈకాలం
THE HONEST TELUGU DAILY




మంగళవారం 10-02-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :102 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

## మంచి నాయకుడిగా ఎలా మారాలి? మోదీ సమాధానమిదే..!



**టెక్నాలజీ మన పనిని సులభం చేస్తుంది; దానికి బానిసలుగా మారకూడదు**

**ప్రేరణ, క్రమశిక్షణ రెండూ అవసరం -- ఒకటి లేకపోతే ఫలితం ఉండదు**

టెక్నాలజీ మనం పనిచేసే విధానాన్ని మారుస్తుందని, దాన్ని అర్థం చేసుకుని అవసరానికి తగినట్లుగా వినియోగించుకోవాలని ప్రధాని మోదీ తెలిపారు. అంతేగానీ, సాంకేతికతనే మిమ్మల్ని బానిసలుగా మార్చుకునే పరిస్థితికి వెళ్లొద్దని సూచించారు. 'పరీక్షా పే చర్చ' రెండో ఎడిషన్‌లో భాగంగా పలువురు విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. ఈ సందర్భంగా కెరీర్ పురోగతికి సంబంధించి వారికి విలువైన సూచనలు చేశారు. విద్యార్థుల సందేహాలు తీర్చారు.

2లో

## స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాల అవిశ్వాస తీర్మానం..?



2లో

## రూ.54వేల కోట్లు కొల్లగొట్టారు.. ఇది భారీ దోపిడీ: డిజిటల్ మోసాలపై సుప్రీం



2లో

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్మతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు



మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు.

2లో

## క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు



- ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి
- అప్పుడే ఆశించిన ఫలితాలను సాధిస్తాం
- అధికారులకు డిప్యూటి సిఎం పవన్ కీలక సూచనలు

క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు.

2లో

## శ్రీశైలంలో శివదీక్ష భక్తుల నిరసన



శ్రీశైలం: శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఆలయం వద్ద శివదీక్ష భక్తులు నిరసనకు దిగారు. స్పర్శ దర్శనానికి ఆలస్యమవుతోందని ఆరోపించారు. ఆలయ పరిధిలోని కృష్ణదేవరాయ క్యూలైన్లు విరగ్గొట్టి చొచ్చుకెళ్లారు. కృష్ణదేవరాయ గోపురం నుంచి వందలాదిగా దూసుకొచ్చారు. పుష్కరిణి వైపు గేట్లు ఎక్కి ఆలయంలోకి వస్తున్నారు. శివదీక్ష భక్తులను కట్టడి చేయలేక ఆలయ భద్రతా సిబ్బంది, పోలీసులు చేతులెత్తేశారు. పుష్కరిణి వైపు పోలీసు బందోబస్తు, తగిన ఏర్పాట్లను అధికారులు చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

**రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం**
**ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి**



2లో

మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు.

## ఓటకు నోటు సాక్ష్యాలు దగ్ధం

- ఫోరెన్సిక్ అగ్నిప్రమాదం ఓ కుట్ర
- ప్రచారంలో సిఎం రేవంత్‌పై కెటిఆర్ ఆరోపణలు



2లో

## గుంటూరుకు వైకాపా నేత అంబటి రాంబాబు తరలింపు



రాజమహేంద్రవరం: మురికి వ్యాఖ్యల కేసులో అరెస్టై రాజమహేంద్రవరం జైల్లో ఉన్న వైకాపా నేత అంబటి రాంబాబును గుంటూరు తరలించారు. పీటీ వారెంట్‌పై గుంటూరు కోర్టుకు పోలీసులు ఆయన్ను తీసుకెళ్లారు. వైద్య కళాశాలల పీపీపీ విధానంపై వైకాపా ఆందోళన సందర్భంగా

2లో


## ఎపి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న కీలక నిర్ణయం

- విద్యార్థులు సభాసమావేశాలు వీక్షించేలా ఏర్పటు
- ఫోన్ లేదా ఇ మెయిల్ ద్వారా విద్యాసంస్థలు సంప్రదించాలి



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.. అసెంబ్లీ సమావేశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా అసెంబ్లీ సభలో వీక్షించుకునే అవకాశం కల్పించనున్నారు. అసెంబ్లీ జరిగే ప్రతి రోజు విద్యార్థులు సభ సమావేశాలను ప్రత్యక్షంగా చూడగలుగుతారు. చట్టసభల పట్ల విద్యార్థులలో అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమం చేపడుతున్నారు.. ఇందుకు సంబంధించి స్కూల్స్, కాలేజీలు తమ విద్యార్థులను తరలించేందుకు ముందుగా అసెంబ్లీ కార్యాలయానికి ఈ-మెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు.. అసెంబ్లీ సమావేశాలను టీవీల్లో చూడడం కాదు.. అసెంబ్లీకి వెళ్లి.. ప్రత్యక్షంగా మన సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు.. ప్రతిపక్ష నేతలు ఎక్కడ కూర్చుంటారు.. స్పీకర్ ఎటువైపు ఉంటారు? అసెంబ్లీలో సెక్యూరిటీ ఏంటి? అక్కడ ఉండే ఇతర సదుపాయాలు ఏంటని ప్రత్యక్షంగా చూడడం.. తెలుసుకోవడం ఎవరికైనా ఇష్టమే.. అలాంటి అవకాశం విద్యార్థులకే వస్తే.. ఎగిరి గంతేస్తారు.. అందుకే ఈ అవకాశం కల్పించాలని స్పీకర్ నిర్ణయించారు. అయితే, బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఒక్కో బ్యాచ్‌లో 30 మంది విద్యార్థులు.. 45 నిమిషాల పాటు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఉంటుందని వెల్లడించారు.. వివరాల కోసం ఆసక్తి ఉన్న స్కూల్/కాలేజీలు 0863-2449184, 0863-2449185 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు..

## మడకశిరలో చిరుత సంచారం.. గ్రామస్థుల ఆందోళన



మడకశిర: రాజమహేంద్రవరంలో పెద్దపులి ఘటన మరవకముందే.. శ్రీసత్యసాయి జిల్లాలో చిరుత కలకలం సృష్టిస్తోంది. మడకశిర మండలం ఎల్లోటి గ్రామ పరిసరాల్లో చిరుత సంచారంతో గ్రామస్థులు, రైతులు భయాందోళన చెందుతున్నారు. ఓ పొలం వద్ద చిరుత వేటాడిన జింక కళేబరం కనిపించింది. వెంటనే ఓ రైతు.. అటవీ శాఖ అధికారులకు ఈమేరకు సమాచారం అందించారు.దీంతో వారు ఆ ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చిరుత ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం జింక కళేబరాన్ని దహనం చేశారు. ఎల్లోటి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలోని అటవీ ప్రాంతంలో కొన్ని రోజుల క్రితం మేక, కుక్కపై చిరుత దాడి చేసి చంపింది. ఇప్పుడు జింక కళేబరం లభ్యం కావడం ఆందోళన కలిగిస్తోందని స్థానికులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# సంపాదకీయం

## పార్లమెంటులో కేంద్రం కుటిల వేషాలు

దేశాన్ని కుదిపేసే తీవ్ర పరిణామాలు జరుగుతున్నా అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటు మాత్రం వాటిని చర్చించే అవకాశం లేకుండా పోవడమే మోడీస్వామ్యం. ఈ వారం ఉభయ సభల్లో ప్రకంపనాలే ఇందుకు నిదర్శనం. ప్రజాస్వామికంగా ప్రతిపక్షాలకు వుండే చోటు లేకుండా చేయడం, నయానో భయానో ప్రాంతీయ పార్టీలన్నిటినీ పోగేసుకుని సర్కారు నడిపించడం బిజెపి, ఆర్ఎస్ఎస్ ల ఏకైక సూత్రంగా మారింది. తమ తమ నీతిబాహ్య నిర్వాకాల కారణంగా మోడీ త్రిశూల వ్యూహం ఉచ్చులో చిక్కిన చాలా మంది ప్రాంతీయ పార్టీల నేతలు వారెంత కొమ్ములు తిరిగినవారైనా నోరెత్తి అడగలేని, అనలేని పరిస్థితి. ప్రధాన మంత్రి, ఆయన సన్నిహిత వలయంలోని అరడజను మంది పార్లమెంటులో పద విన్యాసాలు చేస్తుంటారు. సూక్తులు వల్లిస్తుంటారు. సభలో ఏదైనా తేడా వస్తే నిబంధనల చక్రం అడ్డు వేయడానికి తమ వారినే పీఠాలపై కూర్చోబెడుతుంటారు గనక సమస్యేమీ వుండదు. మోడీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా మాటున దాక్కున్నారని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యకు అర్థమదే. ప్రజల సభ, పెద్దల సభ అన్న తేడా లేకుండా ఈ సారి రెండు చోట్లా ప్రతిపక్ష నాయకులకు మాట్లాడే అవకాశం నిరాకరించడం ఇందుకు పరాకాష్ట. క్యాబినెట్ హోదాతో రాజ్యాంగబద్ధ పదవిలోని వారికే అవకాశం ఇవ్వకపోతే ఇక ఇతర ప్రతిపక్షాలకు ఏముంటుంది? సమాన గౌరవంతో నడవాల్సిన ప్రతిపక్షాన్ని బొత్తిగా బేఖాతర్ చేశాక ఇక ఆ చర్చలకూ సభలలో ప్రజాస్వామ్యం ఏం మిగులుతుంది?

### లోగుట్టు ఏంటి?

వాస్తవానికి సభల్లోనే కాదు, మొత్తంగా దేశ వ్యవహారాల నిర్వహణపైనే ఈ సందేహం చాలామందికి కలిగింది, నిరసనా వ్యక్తమైంది. ఇంకా చెప్పాలంటే దేశ వ్యవహారాలే గాక అంతర్జాతీయ సంబంధాల్లోనూ ఇష్టారాజ్యమైంది. హఠాత్తుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత దేశంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్.టి.ఎ) కుదిరిందని తన స్వంత వేదిక 'ట్రూత్' నుంచి ప్రకటించారు. వెంటనే ప్రధానమంత్రి 140 కోట్ల భారతీయుల తరపున తన ప్రియమైన గొప్ప స్నేహితుడు ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపి పరవశించిపోయారు. చర్చలు ఎక్కడ జరిగాయో, ఎవరు చేశారో, ట్రంప్‌కు ఇద్దరి తరపున ఏకపక్షంగా ప్రకటన చేసే అధికారం ఎవరిచ్చారో తెలియదు! ఈ చర్చల తర్వాత ఇండియా రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపేస్తుందని కూడా అమెరికా అధ్యక్షుడే ప్రకటిస్తారు. వెనిజులాలో తాము దుర్మార్గంగా చేజిక్కించుకున్న చమురునే ఇండియా తీసుకుంటుందని కూడా చెప్పేస్తారు. 2025 ఏప్రిల్ నుంచి ఇరు దేశాలు మాట్లాడుతున్నా కుదరని డీల్ ఇలా ఆఘమేఘాల మీద ఎలా కుదిరింది? మోడీ తనను సంతోషపెట్టడానికి చాలా చేశారు గానీ ఇంకా చేయాలని ట్రంప్ మాట్లాడ్డం, ఆయన తమ అధ్యక్షుడికి ఒక్క ఫోన్ చేస్తే అంతా అయిపోతుందని అమెరికా అధికారులు షరతు పెట్టడం భారతదేశ ఆత్మగౌరవానికే భంగకరంగా పరిణమించింది. ఇప్పుడేమో గేదెను చెరువులో పెట్టి బేరం చేసినట్టు ఏమీ బయిటపెట్టకుండా ట్రంప్ ఒక పోస్టు పెట్టగానే మోడీ ధన్యోస్మి అనడం ఆ షరతుకు లోబడటమే కాదా? ఈ విధంగా లోబడిపోవడమే పెద్ద దౌత్యనీతిగా చిత్రిస్తూ మోడీ ట్రంప్‌ను దారికి తెచ్చేసినట్టు బడా మీడియా బాజా బజంత్రీలు అందుకోవడం మరీ వింత కదా?

### పార్లమెంటుకు తెలియకుండానే..

దేశ అత్యున్నత శాసన వ్యవస్థ పార్లమెంటు సమావేశాలు జరుగుతుండగా దానికి తెలియకుండా అమెరికా అధ్యక్షుడి ప్రకటన ద్వారా వాణిజ్య ఒప్పందం గురించి అదీ అసంపూర్ణంగా తెలుసుకోవడం కంటే దాన్ని కించపర్చడం ఏముంటుంది? ఆ తర్వాత కూడా మోడీ ముందు ఎన్‌డిఎ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడారు. సభలో వాణిజ్య శాఖామంత్రి పీయూష్ గోయల్ అరకొర ప్రకటన చేసి మమ అనిపించారు. బయిట మాత్రం ఆయనా రెచ్చిపోయి పొగిడేస్తున్నారు. దీనికన్నా ముందు ఇ.యు తో కుదుర్చుకున్న ఒప్పందమే నష్టదాయకంగా వుంటే గొప్ప వరప్రసాదమన్నట్టు చిత్రించారు. అమెరికాతో ఒప్పందం సంగతి అంతకంటే ఘోరం. వ్యాపారస్తుడు ఏదైనా అమ్మాలనుకుంటే ముందు రేటు అమాంతం పెంచి తర్వాత పదో పరకో తగ్గించి పెద్ద రిబేట్ డిస్కౌంట్ ఆఫర్ అంటాడు. ట్రంప్ ఇష్టానుసారం టారిఫ్‌లు పెంచేసి దాంట్లో కొంత తగ్గించాననగానే మురిసిపోవడం అవివేకమే. 2025 ఏప్రిల్‌లో జరిగిన సిపిఎం అఖిల భారత మహాసభ ఈ ఒప్పందం నష్టదాయకమని హెచ్చరిస్తూ తీర్మానమే ఆమోదించింది. వ్యవసాయానికి దానివల్ల కలిగే నష్టాలనూ వెల్లడించింది. ఇప్పటికే మన రైతాంగం అవస్థలు చూస్తున్నాం. ఈ స్థితిలో అమెరికా ఉత్పత్తులు సుంకాలు లేకుండా మన దేశంలోకి దిగిపోతే ఎలా వుంటుందో ఊహించుకోవలసిందే. వ్యవసాయానికి రక్షణ కల్పించామని చెబుతున్నారు గాని దాన్ని ఎవరూ పెద్ద విశ్వసించడం లేదు. మార్చిలోనో ఏప్రిల్‌లోనో ఒప్పందం పూర్తయ్యేలోగా మరెన్ని షాకులు ఇస్తారో ఎవరు చెప్పగలరు? అమెరికాకు 70 శాతం ఎగుమతులు చేసే కెనడా, మెక్సికో వంటి దేశాలే ఒక పట్టాన ఒప్పుకోవడం లేదు గానీ మోడీ సర్కారు మాత్రం మహా హడావుడిగా లోబడిపోయింది. వెంటనే అమెరికా నుంచి 500 బిలియన్ డాలర్ల అమెరికా దిగుమతులను అనుమతించాలి. వారి సరుకులపై టారిఫ్ సున్నా శాతానికి తగ్గించాలి. మన ఎగుమతులపైన మాత్రం 18 శాతం భరించాలి. అందుకే దీన్ని అసమతుల్య ఒప్పందం అంటున్నారు. టెక్స్‌టైల్స్ వంటి వాటి ఎగుమతులకు అవకాశం వస్తుందని ఊరిస్తున్నారు గానీ ఆ మేరకు మన ఫార్మా వంటి వాటికి కలిగే తీవ్ర నష్టం మాటేంటి? పార్లమెంటు ముందు ఈ వివరాలన్నీ మాట్లాడకుండా దాటేసి దాగుడు మూతలాడటం దారుణం. సౌర విద్యుత్ ఒప్పందాల కోసం అదానీ కంపెనీ ముడుపుల గురించి అమెరికా కోర్టు నోటీసునివ్వడం, ఎప్‌స్టీన్ టేపుల్లో మోడీ, అనిల్ అంబానీ వంటి వారి పేర్లు ప్రస్తావనకు రావడం ఈ హడావుడి ఒప్పందానికి ఒక కారణమని అంతర్జాతీయ మీడియాతో సహా చెబుతున్నదానిపై నిగూఢ నిశ్శబ్దం.

### నరవణే పుస్తకం సాకుతో...

పార్లమెంటులో ఇవన్నీ చర్చకు రాకుండా చేయడానికే మోడీ బృందం అడుగడుగునా ఆటంకాలు కల్పించింది. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చైనాతో డోక్లామ్,

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

మొదటి పేజీ తరువాయి

ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఓటకు నోటు సాక్ష్యాలు దగ్ధం

మొదటి పేజీ తరువాయి

నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదం లో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదన్ి ÷ర్ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త, దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు.

## గుంటూరుకు వైకాపా నేత అంబటి రాంబాబు తరలింపు

మొదటి పేజీ తరువాయి

పోలీసులతో అంబటి రాంబాబు దురుసుగా ప్రవర్తించారని గతంలో కేసు నమోదైంది. గతేడాది నవంబర్ 12న జరిగిన ఘటనపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ కేసులో విచారణ కోసం అంబటిని రాజమహేంద్రవరం నుంచి గుంటూరు తరలించారు. సీఎంను దూషించిన కేసులో అంబటి రాంబాబు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మరోవైపు ఆయన బెయిల్ పిటిషన్, పోలీసుల కస్టడీ పిటిషన్‌పైనా కోర్టులో విచారణ జరగనుంది.

## రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

మొదటి పేజీ తరువాయి



ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళుతున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు

చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు.పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

## మంచి నాయకుడిగా ఎలా మారాలి?

# మోదీ సమాధానమిదే..!

మొదటి పేజీ తరువాయి

**విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మోదీ బదులిచ్చారిలా..**

**క్రమశిక్షణ, ప్రేరణ ఏది ముఖ్యం?**

మోదీ: ఆ రెండింటినీ పోల్చకూడదు. ఎంత స్ఫూర్తి పొందినా ఆచరణలో క్రమశిక్షణ లేకపోతే సత్ఫలితాలు పొందలేరు. సమయపాలన, స్థిరత్వం, స్వీయ క్రమశిక్షణే మన ప్రేరణను అర్థవంతమైన ఫలితాలుగా మారుస్తాయి.

**ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భయాలు నిజమేనా?**

ప్రధాని: సాంకేతికత మన పనితీరును మెరుగుపరుస్తుంది. దాన్ని సరిగ్గా వినియోగించుకుంటే ఏఐకి విద్యార్థులు భయపడాల్సిన పనిలేదు. టెక్నాలజీతో ఎలా పనిచేయాలన్నది నేర్చుకోవడం చాలా ముఖ్యం.

**విద్యార్థులకు ఐదు ట్రావెల్ డెస్టినేషన్స్ చెప్పండి?**

మోదీ: ముందు మన సొంత ప్రాంతాలపై దృష్టిపెట్టాలి. మీ జిల్లా, నగరం, రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన ప్రాంతాల జాబితాను రాసుకోండి. ఆ తర్వాత ఎక్కడికి వెళ్లాలో ఎంచుకోండి. మన సమీపంలో ఉన్న ప్రాంతాల విశిష్టతను తెలుసుకుంటే.. అది భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

**మంచి నాయకుడిగా ఎలా మారాలి?**

ప్రధాని: మన విధివిధానాలకు ఎన్నటికీ భయపడకూడదు. విధేయత, నిబద్ధతతో పనిచేయాలి. నిలకడగా సరైన పని చేయడమే నిజమైన నాయకత్వం. లీడర్‌షిప్‌నకు ముఖ్యమైన లక్షణం ఏంటంటే.. మీ ఆలోచనలను కనీసం 10 మందికైనా స్పష్టంగా తెలియజేయగలగడం.

మెదడు ఆరోగ్యంగా పనిచేయాలంటే కంటినిండా నిద్రపోవాలని ప్రధాని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు జీవితాన్ని కూడా ఆస్వాదించాలని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసంగా ఉండటం చాలా ముఖ్యమని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని తెలిపారు.

## స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాల అవిశ్వాస తీర్మానం..?

మొదటి పేజీ తరువాయి

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదంతో ఉభయ సభల కార్యకలాపాలకు తరచూ అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడనివ్వడం లేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చేందుకు విపక్షాలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ కథనం వెల్లడించింది.అవిశ్వాస తీర్మానం తెచ్చేందుకు ఇప్పటికే విపక్షాలు నోటీసులిచ్చినట్లు సమాచారం. త్వరలోనే ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై స్పందించేందుకు కాంగ్రెస్ నిరాకరించింది. తమ చర్య కోసం వేచిచూడాలని పేర్కొంది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో ప్రసంగించేందుకు విపక్ష నేత రాహుల్ గాంధీని స్పీకర్ అనుమతించలేదని ప్రతిపక్షాల ప్రధాన ఆరోపణ. ఇక, కాంగ్రెస్ ఎంపీలు, మహిళా నేతలను కించపరిచేలా మాట్లాడిన భాజపా ఎంపీ నిషికాంత్ దూబేపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే ఈ అవిశ్వాస తీర్మానం తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది.

మంచి నాయకుడిగా ఎలా మారాలి? మోదీ సమాధానమిదే..!

ఈ తీర్మానం తీసుకురావాలంటే కనీసం 100 మంది ఎంపీల సంతకాలు అవసరం. ప్రస్తుతం విపక్షాలు ఆ సంతకాల సేకరణలో ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) తదితర పార్టీలు పాల్గొన్నట్లు తెలిపాయి.

మరోవైపు, పార్లమెంట్‌లో సోమవారం కూడా సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగింది. విపక్షాల నిరసనలతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడింది. అటు రాజ్యసభలో ఖర్గే ప్రసంగానికి అనుమతి లభించకపోవడంతో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి.

## రూ.54వేల కోట్లు కొల్లగొట్టారు.. ఇది భారీ దోపిడీ: డిజిటల్ మోసాలపై సుప్రీం


మొదటి పేజీ తరువాయి

దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు పెద్ద ముప్పుగా మారాయి. ఈ సమస్యపై సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని, ఇది భారీ దోపిడీ అంటూ ఆందోళన వ్యక్తంచేసింది. దోచుకున్న సొమ్ము చిన్నరాష్ట్రాల బడ్జెట్ కంటే ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ మోసాల పై అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా విచారణ జరిగింది. వాటికి చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ, బ్యాంకులు, టెలికమ్యూనికేషన్ విభాగం సంప్రదింపులతో నిర్ణీత ప్రమాణాల కార్యాచరణ ను రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అందుకు నాలుగువారాల గడువు ఇచ్చింది. ఈ నేరాలకు కొందరు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, కుట్ర కూడా కారణం కావొచ్చని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆర్‌బీఐ, బ్యాంకుల నుంచి సకాలంలో చర్యలు ఉండాలని ఆదేశించింది.

డిజిటల్ అరెస్టు కేసుల్లో పరిహారం విషయమై ఆర్‌బీఐ, టెలికమ్యూనికేషన్ విభాగం, ఇతర విభాగాలు సంయుక్తంగా సమావేశంకావాలని సూచించింది. తదుపరి విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. డిజిటల్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, బ్యాంకింగ్ వినియోగదార్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ఉపశమనాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక మోసపూరిత లావాదేవీకి రూ.25,000 వరకు పరిహారాన్ని అందివ్వనుంది. మోసగాళ్లకు వన్ టైం పాస్‌వర్డ్ (ఓటీపీ) ఇవ్వడం ద్వారా, డబ్బులు పోగొట్టుకున్న వారికీ ఈ పరిహారం అందుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. అయితే ఆ లావాదేవీలు దురుద్దేశంతో కూడుకున్నవి కాకుండా ఉండాలన్నారు.

## క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు

మొదటి పేజీ తరువాయి



తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభ మయ్యాయని పవన్ తెలిపారు. ఉన్న తక్కువ వనరులను ఉపయోగించుకొని ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని సహాయ సహకారాలు, ముఖ్యమంత్రి అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని వెల్లడించారు. ప్రతి రూపాయి క్షేత్రస్థాయిలో కనిపించాలని... ప్రాజెక్టులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఉదాసీనత ఉంటుందన్నారు డిప్యూటీ సీఎం. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్‌లు రీచ్ కావలంటే చాలా వరకూ ఎక్స్క్యూజెస్ కనిపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, తాను అకౌంటబిలిటీ ఫిక్స్ చేసుకుంటున్నామని.. అందుకే క్షేత్ర స్థాయిలో ఫలితాలు రావాలని కోరుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధన కోసం పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పురోగతిపై సమీక్షించారు. 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాల కార్యాచరణపై దిశానిర్దేశర చేసారు.

# కామారెడ్డి పట్టణ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్ మహమ్మద్ అలీ షబ్బీర్**
**- 8 వ వార్డు అభ్యర్థి గంప ప్రసాద్**

కామారెడ్డి పట్టణ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్ మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలో కార్నర్ మీటింగ్లో ఆయన ప్రసంగించారు. హౌసింగ్ బోర్డ్, జి వి ఆర్ కాలనీలో నీరు వచ్చి ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రాని నాయకులు మున్సిపల్ ఎన్నికలు రాగానే రావడంపై ప్రతిపక్షాలను విమర్శించారు. 8వ వార్డు అభివృద్ధి కావాలంటే గంప ప్రసాద్ ను గెలిపించాలను,8 వ వార్డు ప్రజల కోరిక మేరకు రేషన్ షాప్ ఏర్పాటు చేస్తానని సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గంప ప్రసాద్ తో కలిసి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కామారెడ్డి లో వరదలు వచ్చిన సమయంలో రానీ నాయకులు ఎన్నికలు రాగానే రావడం ఏంటని ప్రతిపక్షాలను విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని గుర్తు చేశారు,వరద సమస్యల నివారణకు 8 కోట్ల రూపాయలు కేటాయించాను,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో కామారెడ్డి అభివృద్ధికి పాటుపడతానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 8 వ వార్డు లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ 8వ వార్డు అభివృద్ధి జరగాలంటే గంప ప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 8వ వార్డు అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మేనిఫెస్టోను అమలుపరిచే బాధ్యత నాదని గంప ప్రసాద్ ను గెలిపించే బాధ్యత 8వ వార్డు ప్రజల పైననే ఉందని అన్నారు. వరదల సమయంలో కాంగ్రెస్ పార్టీ ముందుండి సహాయ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని,నాడు ఎక్కడ కనబడని బిజెపి,టీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఓటు వేయమని మీ దగ్గరకు వస్తున్నారని ఏం మొహం పెట్టుకొని ఓటు వేయమని అడుగుతున్నారని అలాంటి వారిని నిలదీయాలని అన్నారు. 94 మంది వరద బాధితులకు సహాయాన్ని అందజేయడం జరిగిందని



అన్నారు. వార్డు ప్రజల కోరిక మేరకు రేషన్ షాపు దూర ప్రాంతంలో ఉందని ఈ ప్రాంతంలోని రేషన్ షాపును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా వెంటనే సానుకూలంగా స్పందించి ఆ విషయాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది గంప ప్రసాద్ గెలిచిన వెంటనే షాపును జి ఆర్ కాలనీ,కౌండిన్య కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ మూడు ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చడం జరుగుతుందని అన్నారు. 8వ వార్డులో నిధులు కావాలన్నా,అభివృద్ధి జరగాలన్న అది కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,షబ్బీర్ ఆలీ,కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాలనీ ప్రజలు ఒక అడుగు అభివృద్ధికి ముందుకు వస్తే నాలుగు అడుగులు నడుస్తానని గంప ప్రసాద్ ను గెలిపించి వార్డు అభివృద్ధి పరుచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. బిజెపి,టిఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఓటు వేసి వృధా చేసుకోవద్దని మూడు సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని నిధులు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి అభివృద్ధి కోసం 200 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని అందులో నుండి 8 వ వార్డు అభివృద్ధి కోసం కావలసిన విధులను విడుదల చేస్తానని కులం పేరుతో,మతం పేరుతో రాజకీయాలు మానుకొని అభివృద్ధికే పట్టం కట్టాలని సూచించారు. యువకుడు సేవా తత్పరుడైన గంప ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి 8వ వార్డును కామారెడ్డి జిల్లా కేంద్రంలోనే అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో 8వ వార్డు అభ్యర్థి గంప ప్రసాద్, సీనియర్ నాయకులు ఇలియాస్, రాజు, నిట్టు కృష్ణమోహన్, పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ ప్రచారంలో దూసుకుపోతున్నా అభ్యర్థి నీలం కళావతి..



కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో ప్రచారం జోరుగా సాగుతోంది. 10వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీలం కళావతి రమేష్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. డప్పు కళాకారులతో కలిసి. వార్డులో డప్పు కళాకారులతో ఆదివారం వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఉదయం నుంచి కళాకారులతో ప్రభుత్వ పథకాలు, వార్డు అభ్యున్నతికి తయారు చేసిన ప్రత్యేక మ్యానిఫెస్టోను పాటల ద్వారా ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ విధంగా అమలు చేస్తానని ప్రజలకు అర్థమయ్యే విధంగా కళాకారులతో పాటల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి కళావతి మాట్లాడుతూ. కాంగ్రెస్ అభ్యర్థిగా పదో వార్డులో కౌన్సిలర్?గా మొదటిసారి పోటీ చేస్తున్నట్టు తెలిపారు. ఉన్నత విద్యనభ్యసించి రాజకీయాల్లోకి.. ఉన్నత విద్యనభ్యసించిన తాను రాజకీయ కుటుంబం నుంచి వచ్చానని కళావతి తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు ఓటు వేయడం ద్వారా వార్డు అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ముఖ్యంగా పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని ప్రజలు అడుగుతున్నారని, తనను గెలిపిస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు, ఇళ్లు కచ్చితంగా మంజూరు చేయిస్తానని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థను బాగు చేయిస్తానన్నారు. వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు ల్యాప్?టాప్ అందజేస్తానని, ప్రజలకు మెరుగైన వైద్యం సకాలంలో అందేలా వార్డు ప్రజల కోసం ప్రత్యేకంగా అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు.

# కామారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ దే షబ్బీర్ అలీ..

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీషబ్బీర్ మహిళ కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. కామారెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుంది: షబ్బీర్ అలీ ?తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వం, పాలనపై ప్రజల్లో ఉన్న భారీ సానుకూలతతో కామారెడ్డి, నిజామాబాద్లలో కాంగ్రెస్ స్పష్టమైన మెజారిటీ సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన కేవలం రెండేళ్లలోనే చూపిన అభివృద్ధి, పాలనా రికార్డు వల్ల కాంగ్రెస్ పార్టీకి అఖండ మద్దతు లభిస్తోందని అన్నారు. క్షేత్రస్థాయిలో స్పందన అద్భుతంగా ఉంది. దాదాపు రెండు



వంతుల మెజారిటీ దిశగా మేము వెళు_తున్నాం అని ఆయన ప్రకటించారు. కామారెడ్డిలోని 49 వార్డులకు గాను 45 వార్డుల్లో పర్యటించి, ప్రతిరోజూ 12 వార్డుల్లో ముమ్మరంగా సమావేశాలు నిర్వహించాము ?10 ఏళ్ల పాలనలో ఏమీ చేయని వారిని, ఎన్నికైన తర్వాత కనిపించకుండా పోయిన వారిని ప్రజలు తిరస్కరిస్తున్నారని ఆయన అన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పాత రేషన్ కార్డుల పునరుద్ధరణ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని గుర్తు చేశారు. కామారెడ్డి అభివృద్ధి కోసం రూ. 200 కోట్ల ప్రతిపాదనలు పంపగా, చాలా వరకు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో ఇందిరా గాంధీ స్టేడియంలో ఇండోర్ స్టేడియం (రూ. 8 కోట్లు), అండర్ గ్రౌండ్ విద్యుత్ సబ్ స్టేషన్లు, గోదావరి తాగునీటి సరఫరా పెంపు (మార్చి చివరి నాటికి 10 ఏం.ఎల్.డి.) వరదల్లో ప్రజలు చనిపోతుంటే.. 'వరదలు వస్తుంటాయి, ప్రజలు చనిపోతుంటారు' అని మాట్లాడటం బాధ్యతారాహిత్యం. బాధ్యత గల నాయకులు మాట్లాడే తీరు ఇది కాదు. ?అలాగే, అభివృద్ధి పనులపై బీజేపీ ఎమ్మెల్యే ఆసక్తి చూపడం లేదని, సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పదేళ్ల కాలంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసిందని మండిపడ్డారు. ?అంతర్గత అంచనాల ప్రకారం.. కామారెడ్డిలో కాంగ్రెస్ 32 నుండి 35 వార్డులను గెలుచుకుని, సొంతంగా మున్సిపాలిటీని కైవసం చేసుకుంటుందని షబ్బీర్ అలీ జోస్యం చెప్పారు. కులమతాల రాజకీయాలకు తావు లేకుండా, నిజమైన అభివృద్ధిని కాంక్షించి కాంగ్రెస్కు ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు.

# కామారెడ్డిలో రేపటితో ముగియనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం..

**- ఓటర్ల ప్రలోభాలపై అధికారుల కట్టుదిట్టమైన నిఘా**

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం రేపటితో ముగియనుంది. గత కొన్ని రోజులుగా ప్రధాన రాజకీయ పార్టీలు విస్తృతంగా ప్రచారం నిర్వహించగా, చివరి రోజు అభ్యర్థులు ఇంటింటికీ తిరిగి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రచారం ముగిసిన తరువాత ఓటర్లను ప్రభావితం చేసే చర్యలు జరుగకుండా ఎన్నికల అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నగదు, మద్యం లేదా ఇతర ప్రలోభాల పంపిణీకి అడ్డుకట్ట వేయడానికి ఫ్లైయింగ్ స్క్వాడ్లు, పోలీస్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే 9908712421 ఈ నెంబర్కు ఫోన్ చేసి ఎన్నికల నియంత్రణ కేంద్రానికి సమాచారం అందించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారగా, పోలింగ్ రోజుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న ప్రశాంత గౌడ్..

**-సకాలంలో ఓ నెగటివ్ ప్లేట్ లెట్స్ అందజేత**
**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



కామారెడ్డి జిల్లా రెడ్డిపేట్ గ్రామానికి చెందిన ప్రశాంత్ గౌడ్ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళ మనీష కు ఓ నెగటివ్ ప్లేట్ లెట్స్ ను అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారి కోసం సకాలంలో రక్తాన్ని అందజేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తూ తొమ్మిదవ సారి రక్తదానం చేసిన ప్రశాంత్ గౌడ్ ను అభినందించడం జరిగింది. గతంలో గర్భిణీ స్త్రీల కోసం, డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని రక్తదానం ప్రాణదానంతో సమానమనీ ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్.

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడినస్లిప్పులను వంద శాతం పంపిణీ చేసేలా పర్యవేక్షణ



చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మామిడిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సదుపాయాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు. అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎంతో అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలోని మూడవ తరగతి గదిని కలెక్టర్ సందర్శించి, విద్యార్థులకు ఆంగ్లం సబ్జెక్టుపై కొద్దిసేపు బోధించారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థులు సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లను కలెక్టర్ స్వయంగా చిన్నారులకు పంచిపెట్టారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, స్థానిక అధికారులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణా పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్..



కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సోమవారం పరిశీలించారు, గ్రామ సర్పచ్ సుజాత శివారెడ్డి లబ్ధిదారులతో మాట్లాడి. ఇల్లు నిర్మాణానికి సంబంధించిన బిల్లులు సకాలంలో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు, పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు,ఇల్లు నిర్మాణా పనులు పూర్తి చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్ గ్రామ పంచాయతీ సెక్రటరీ శశిధర్,తదితరులు పాల్గొన్నారు,

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

అమెరికాతో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని, విత్తన, విద్యుత్, మార్కెట్ చట్టాలను ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం సామ్రాజవాద అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకుందని ఈ ఒప్పందం అమలు అయితే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలు, పాల పదార్థాలు ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్ద ఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము అన్నారు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో దమ్మపేటలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం




జరిగింది ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడి ప్రభుత్వం 50శాతం సబ్సిడీ ఇస్తుందని మన దేశంలో మన ప్రభుత్వం వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం 3 శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుందని, మన దేశ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులతో పోల్చితే అమెరికా వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు చాలా తక్కువఅని చౌకగా ఉత్పత్తి అయిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఈ ఒప్పందంతో మన దేశంలోకి విచ్చలవిడిగా వస్తాయని దీనివలన మన రైతాంగం పండించిన పంటలు అమ్ముకునే దారి లేక దివాళా తీస్తారని అలాగే మనదేశంలో 65 శాతం జనాభా ఆధారపడి ఉన్న మన వ్యవసాయ రంగం దెబ్బతింటుందని 9 కోట్ల మంది పాడి రైతులు దివాళా తీస్తారని అన్నారు మన దేశంలోకి వచ్చే వస్తువులపై ఎలాంటి పన్నులు ఉండవు. మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపైన 18శాతం పన్నులు అమెరికా విధించిందని మన ఎగుమతులు క్షీణిస్తాయని పత్తి దిగుమతిపై ఉన్న 11శాతం సుంకాన్ని రద్దు చేయడం వల్ల మన దేశంలోకి గత సంవత్సరం కంటే అదనంగా 177 మిలియన్ డాలర్ల పత్తి దిగుమతి అయిందని దీని ఫలితంగా మన రైతులు మద్దతు ధరకంటే తక్కువకు ధరకు పత్తిని అమ్ముకున్నారని అన్నారు 13 నెలల పాటు నిరవధికంగా సాగిన రైతు ఉద్యమం సందర్భంగా రైతు సంఘాలకు ఇచ్చిన హామీలు అమలు పరచకుండా మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని మరొకసారి మోసగించిందని రైతులు పండించే పంటలకు మద్దతు ధరల అమలు గురించి మాట్లాడటం మానేసిందని ఎరువుల మీద సబ్సిడీలు తగ్గించి ఎరువుల ధరలు విపరీతంగా పెంచుతున్నదని అన్నారు 2026-27 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో ఎరువులపై సబ్సిడీ తగ్గించిందని దాంతో ఎరువులు, పురుగుమందుల ధరలు పెరుగుతాయని గత సంవత్సరం యూరియా కొరత రైతులను ఎలా వేధించిందో మనం చూశామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, ఏ ఐ యు కె ఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు, తామా రాముడు, కుంజా కాంతారావు, సున్నం జగన్, పూజల సంజీవరావు, కేసరి పోతురాజు తదితరులు పాల్గొన్నారు

# అమ్రాబాద్ అభయ అరణ్యంలో శివ స్వాముల పాదయాత్ర

**- శివనామ స్మరణతో మారుమోగుతున్న నల్లమల్ల**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా పిలువబడే నల్లమల్ల ప్రాంతం శివనామస్మరణతో మారుమోగుతుంది. శివమాల ధరించిన శివ స్వాములు రాష్ట్ర నలుమూలల నుండి అదేవిధంగా పక్క రాష్ట్రమైన కర్ణాటక నుండి పాదయాత్రగా శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి దర్శనం కోసం బయలుదేరి వెళుతున్నారు. అమ్రాబాద్ అభయ అరణ్యంలో శివ స్వాముల పాదయాత్ర నిర్విరామంగా కొనసాగుతుంది. మన్ననూరు నుండి శ్రీశైలం వెళ్లే మార్గం మధ్యలో స్వచ్ఛంద సంస్థలు శివ స్వాములకు నీటి వసతి, అన్నదానం మరియు పండ్ల పంపిణీ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. దగ్గరలో ఉన్న మహాశివరాత్రి పర్వదినం వరకు శ్రీశైలంలో కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం కోసం పాదయాత్ర చేసే స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో వస్తారని వారికి కావాల్సిన అన్ని రకాల వసతులను ఏర్పాటు చేశామని స్వచ్ఛంద సంస్థల కమిటీ సభ్యులు తెలిపారు.

# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే

**- ప్రజలు నన్ను దీవించి గెలిపించండి-అభివృద్ధి చేసి చూపిస్తా**
**- 09 వార్డు బాణపురం రాజు ముదిరాజ్**

-నారాయణఖేడ్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే నని ప్రజలు నన్ను దీవించి గెలిపిస్తే 9వ వార్డు సుందరంగా తీరుస్తానని చేతి గుర్తు అభ్యర్థి బాణపురం రాజు ముదిరాజ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాటల్లో గారడితో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు మోసం చేస్తున్నాయని వారి మాటలు నమ్మి ఓటు చేశారో మన అభివృద్ధి జరగడం చాలా కష్టం అన్నారు. మన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం మహిళలకు ఉచిత బస్సు, 500కే వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రేషన్ సన్న బియ్యం, వంటి సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నా గురించి జహీరాబాద్ నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్టికర్ మరియు నారాయణఖేడ్ శారద సభ సభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి వచ్చి ప్రచారం చేసినందుకు వారికి ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటాను అని అన్నారు. ఇంటింటి ప్రచారంలో పట్ల చంద్రశేఖర్ రెడ్డి సుధాకర్ రెడ్డి మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే సతీమణి అనుపమ వచ్చి ప్రచారం చేసినందుకు వాల్ వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. తొమ్మిదవ వార్డు ప్రజలు నన్ను భారీ మెజారిటీతో



గెలిపిస్తే ఈ ఐదు సంవత్సరాలు వారికి కట్టుబడి ఉండి ఆ వార్డులు అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 9వ వార్డు ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని అన్నారు. తెలంగాణ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజారుద్దీన్ మైనార్టీ సంక్షేమంతో పాటు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ ను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహమ్మద్ అజహరుద్దీన్ గత నెల 31న రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కేబినెట్ ఆదేశానుసారం మన జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఇచ్చినందుకు చాలా సంతోషం ఆయన మన మున్సిపాలిటీకి రావడం చాలా గర్వకారణం అని అన్నారు. ఈరోజు నారాయణఖేడ్ లో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మన మంత్రివర్యులు అజారుద్దీన్ రావడంతో మున్సిపాలిటీలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త వచ్చి బైక్ ర్యాలీ షో నిర్వహించి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మంత్రివర్యులకు నియోజకవర్గ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విరగబూసిన మామిడి రైతన్నల్లో చిగురించిన ఆశలు

**- ఈ ఏడాది కనువిందు చేస్తున్న మామిడి తోటలు**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల్ల అటవీ ప్రాంతాన్ని అనుకొని ఉన్న బల్మూర్, అమ్రాబాద్, లింగాల మరియు ఉప్పునుంతల మండలాల్లో ఈ ఏడాది మామిడి తోటలు కనువిందు చేస్తున్నాయి. తెలుగు కొత్త సంవత్సరంగా పిలువబడే ఉగాది పండుగ వచ్చిందంటే ఉగాది పచ్చడితో వేడుకలు జరుపుకోవడం మన తెలుగువారి సాంప్రదాయం కాబట్టి ఈసారి వాతావరణం అనుకూలించడంతో మామిడి చెట్లు నిండుగా పూత పూశాయి. ఎటువైపు చూసినా విరబూసిన మామిడి పూతతో తోటలన్నీ కొత్త కలను సంతరించుకున్నాయి. గత కొంతకాలంగా నష్టాల్లో ఉన్న చిన్న మరియు సన్నకారు రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఈసారి విరబూసిన మామిడి పూత నిలిచి ఆశించిన మేరకు ఖాతా వస్తే గడ్డు పరిస్థితుల నుంచి గట్టెక్కుతామని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ప్రచారం ముగిసిన వెంటనే బయటి వ్యక్తులు వెళ్లాలి

**- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ హెచ్చరిక**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా రేపు సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచారం ముగియనుందని, ఆ తర్వాత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో బయటి వ్యక్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జనగామ, ఘన్పూర్, పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట పట్టణాల్లో ఎన్నికల ప్రచారం ముగియనున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రచార సిబ్బంది మరియు సంబంధిత వ్యక్తులంతా రేపు సాయంత్రం 5 గంటలలోపు తమ తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. నిర్దేశిత సమయం తర్వాత కమిషనరేట్ పరిధిలో అనవసరంగా సంచరిస్తున్న వారిని గుర్తించినట్లయితే ఎన్నికల నిబంధనలు, చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# ప్రచారం లో జోరు పెంచిన సాతని శ్రీశైలం బిఆర్ఎస్ పార్టీ



సదాశివపేట పట్టణంలోని 10 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సాతని శ్రీశైలం గురునగర్ కాలనిలో ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో వార్డులో భారీ ర్యాలీతో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సాతని శ్రీశైలం, అనంతరం ఆయన మాట్లాడుతూ నాపై ఆధార అభిమానులతో రెండు దఫాలుగా నన్ను కౌన్సిలర్ గా గెలిపించి గురు నగర్ కాలనీని ఎంతో అభివృద్ధిగా చేసుకున్న విషయం అందరికి తెలిసిందే, మరొక్కసారి అవకాశం ఇచ్చి మన పదో వార్డును సదాశివపేట మున్సిపాలిటీలోని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ముందు వరుసలో ఉంచుతనని ఒక్కరికి 24 గంటలు మీ సేవలో అందుబాటులో ఉండి మీ సేవకుడినై పనిచేస్తానని10వ వార్డు ప్రజలు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి సాతని శ్రీశైలం ను భారీ మెజారితో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ అనిల్ రెడ్డి, కాలనీ పెద్దలు యువకులు మహిళలు భారీగా పాల్గొన్నారు.

# ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు

**- పర్మిషన్ రద్దు చట్టపరమైన చర్యలు తప్పవన్న ఎమ్మార్వో**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో వి ఆగునుండి ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల రెవెన్యూ అధికారి సైదులు స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను దుర్వినియోగం చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న వారిపై ఏమాత్రం ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాలకు పాల్పడుతున్న ట్రాక్టర్ యజమానులు మరియు సంబంధిత వ్యక్తుల పర్మిషన్లను రద్దు చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మండలంలో ఇసుక రవాణా పూర్తిగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జరగాలని అలా కాకుండా ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి నష్టం కలగడమే కాకుండా ప్రజలకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఇటువంటి అక్రమాలను గమనించినట్లయితే వెంటనే మండల రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని, పారదర్శక పాలనకు అందరూ సహకరించాలని ఎమ్మార్వో సైదులు కోరారు.


# నూతన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు

**- గ్రామ అధ్యక్షుని ఆధ్వర్యంలో భూమి పూజ**



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం కొత్తపల్లి గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు యువకులు నాంది పలికారు. అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు పురం ఆంజనేయులు ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు పురం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి గ్రామంలో ఉండాలని ఉద్దేశంతో మా గ్రామంలో కూడా విగ్రహ ఏర్పాటుకు యువకులంతా ముందడుగు వేశామని అదే విధంగా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడంలో యువకులు ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు రామావత్ సంతోష్, లడ్డు యాదవ్, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ సభ్యులు శ్యామ్, నాగార్జున, అంజి అదేవిధంగా సైదులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు లో కల్తీ నిజమే అంటున్న జనసేన నాయకురాలు తంబళ్లపల్లి రమాదేవి



ఎన్టీఆర్ జిల్లా నందిగామ రైతు పేటలో గల జనసేన కార్యాలయంలో జనసేన నాయకురాలు రమాదేవి మాట్లాడుతూ తిరుమల లడ్డూ కల్తీ చేశారని సిట్ నివేదిక ఇచ్చిన వైసీపీ నాయకులు బుకాయిస్తున్నారని వారు తప్పు తెలుసుకొని క్షమాపణలు చెప్పాలని అన్నారు వెంకటేశ్వర స్వామి తో పెట్టుకున్న వారు సర్వనాశనం అయిపోతారని వ్యాఖ్యానించారు సంస్కారం మానవత్వం ఉంటే ప్రతి హిందువులకు క్షమాపణ చెప్పాలని క్లీన్ షిట్ వచ్చిందని వైసిపి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో యర్రబడి సురేష్ జనసేన నాయకులు పాల్గొన్నారు

# రూ. 4.76 కోట్ల గంజాయి కాల్చివేత..



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలోని ఆరు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నమోదైన 47 కేసుల్లోని 953 కేజీల గంజాయిని కాల్చివేతకు ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్థన్‌రెడ్డి అదేశాలు జారీ చేశారు. ఈ మేరకు స్టేషన్లలో కేసుల వారిగా గంజాయిని ఒక దగ్గరకు చేర్చి మొత్తంగా 953 కేజీల గంజాయిని ప్రభుత్వ అమోదిత ఏడబ్ల్యూఎం కన్సంటింగ్ లిమిటేడ్ కాల్చివేత పరిశ్రమలో సోమవారం కాల్చివేశారు. ఈ కంపెనీతల్లేడ మండలం గోపాల్‌పేట్‌లో ఉంది. కాల్చివేసిన గంజాయి విలువ రూ. 4.76 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు. ఖమ్మం జిల్లాలోని ఖమ్మం 1 ఎక్సైజ్ స్టేషన్‌లో 9 కేసుల్లో 42 కేజీలు, ఖమ్మం -2 స్టేషన్‌లో5 కేసుల్లో 57 కేజీల, మధిర స్టేషన్‌లోని 7 కేసుల్లో 193 కేజీల, కొత్తగూడం జిల్లాలోని పాల్వంచ స్టేషన్‌లో 2 కేసుల్లో 114 కేజీలు, మణుగూర్ స్టేషన్‌లో ఒక కేసులో 21 కేజీలు, భద్రాచలం స్టేషన్‌లో 23 కేసుల్లో 625 కేజీల గంజాయిని కాల్చి వేసినట్లు డిప్యూటి కమిషనర్ జనార్థన్‌రెడ్డి తెలిపారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149

పచ్చి రొయ్యలు
సంప్రదించాల్సిన నెంబర్ 93813 43925

ఈకాలం
THE HONEST TELUGU DAILY

సముద్రపు చేపలు
సంప్రదించాల్సిన నెంబర్ 93813 43925
Sea food.. Salmon, Tuna, Cod, Tilapia, Snapper, Shrimp, Lobster, Crab available
linga frozen food, bhatti savargav road, adilabad.

Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149

3వ వార్డులో..


# నిషిధ ఆదిత్య కందేశ్కర్

# భారీర్యాలీ!



ఆదిలాబాద్ పట్టణంలోని 3వ వార్డులో నిషిధ ఆదిత్య కందేశ్కర్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం భారీర్యాలీ నిర్వహించారు. బిజెపి పార్టీ నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న వీరు ఇప్పటికే వార్డులోని ఇంటింటికి తిరిగి ప్రచార నిర్వహించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పలు దఫాలుగా ఆదిత్య తో కలిసి వార్డులో ఓట్లు అభ్యర్థించారు. సోమవారం నాటి ర్యాలీ తిరుపల్లి, బెల్లూరి, జిఎస్ ఎస్టేట్, జిడిసిలలో ఘనంగా సాగింది. ఈ ర్యాలీని వార్డు జనాలు అడుగడుగునా స్వాగతించారు.









పచ్చి రొయ్యలు
సంప్రదించాల్సిన నెంబర్ 93813 43925

ఈకాలం
THE HONEST TELUGU DAILY

సముద్రపుచేపలు
సంప్రదించాల్సిన నెంబర్ 93813 43925
Sea food.. Salmon, Tuna, Cod, Tilapia, Snapper, Shrimp, Lobster, Crab available
linga frozen food, bhatti savargav road, adilabad.

Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149






## ఆదిలాబాద్ లో సగం వార్డులు..

# AIFB వైపే!

### - మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనీషా

పట్టణంలోని సగం వార్డులు ఏఐఎఫ్బి వైపు నిలబడి ఉన్నాయని ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనిషా అన్నారు. ప్రచారం ముగింపు లో భాగంగా సోమవారం చేసిన పట్టణ పర్యటనలో ఆమె మాట్లాడారు. తాము ప్రతిపాదించిన ఏఐఎఫ్బి కౌన్సిలర్ అభ్యర్థులంతా బలపడ్డారని వారి గెలుపు తథ్యమని అభిప్రాయపడ్డారు.

